# తలమడుగులో బంద్ సక్సెస్





- సుంకిడి అంతరాష్ట్ర రహదారిపై రాస్తారోకో
- రిజర్వేషన్లు అమలు చేయకపోతే ఉద్యమం ఉధృతం
- బీసీ సంఘ%శీ% అధ్యక్షులు మేకల రవికాంత్ యాదవ్

-శెనార్తి మీడియా, తలమడుగు:

బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర బీసీ సంఘం ఇచ్చిన రాష్ట్ర బంద్ పిలుపు మేరకు మండలంలో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శనివారం బంద్ ప్రశాంతంగా నిర్వహించారు. మండలకేంద్రంతోపాటు సుంకిడి, భరంపూర్, కజ్జర్ల, దేవాపూర్, కుచులాపూర్, సాయిలింగి తదితర గ్రామాల్లో బీసీ సంఘాల నాయకులు గ్రామాల్లో ర్యాలీ నిర్వహిస్తూ దుకాణాలను, ప్రభుత్వ పాఠశాలలను బంద్ చేయించారు. అనంతరం ర్యాలీగా సుంకిడికి చేరుకొని అంతరాష్ట్ర రహదరిపై -అఖిల పక్ష నాయకులతో కలిసి బీసీ సంఘం నాయకులు రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు రవికాంత్ యాదవ్ మాట్లాడుతూ మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ లు అమలు కావాలంటే రాజ్యాంగ సవరణ చేసి ఆర్టికల్ 9లో చేరిస్తే తప్ప రిజర్వేషన్లు అమలు కావని.... కేంద్ర ప్రభుత్వంపై కాంగ్రెస్ పార్టీ ఎంపీలు ఒత్తిడి తీసుకురావాలన్నారు... రిజర్వేషన్లు అమలయ్యే వరకు పోరాటం చేస్తామన్నారు. మండలంలో బంద్ కు స్వచ్ఛందంగా సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.. బంద్ కు బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ, ధర్మ సమాజ్ పార్టీ నాయకులు పాల్గొని మద్దుతు తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా అదిలాబాద్ రూరల్ సిఐ ఫణిందర్, ఎస్ఐ రాధికలతో పాటు పోలీస్ సిబ్బంది బందోబస్తు నిర్వహించారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి వెంకన్న, బీఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ తోట వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ కల్యాణం రాజేశ్వర్, బీజేపీ మండల కన్వీనర్ ధనంజయ్, నాయకులు పల్లవి, రాంబాయి, వెంకన్న, నరేష్, మహేందర్ యాదవ్, శ్రీనివాస్, ఆశన్న, శ్రీకాంత్, అసం రవి, వెంకట్ యాదవ్, ప్రమోద్, లచ్చన్న, రమాకాంత్, వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## సీడ్ క్రాప్ జెనెటిక్స్ డీలర్స్ మీట్

### హాజరైన కంపెనీ జిఎం నాగరాజు రెడ్డి



సీడ్ క్రాఫ్ట్ జెనెటిక్స్ కంపెనీ ఆధ్వర్యంలో ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో శుక్రవారం డీలర్ మీట్ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన కంపెనీ రీజినల్ మేనేజర్ నాగరాజు రెడ్డి హాజరై పంటల నిర్వహణ గురించి వివరించారు.అదేవిధంగా పంటలో వచ్చే సస్య రక్షణ పురుగు మందులు,తెగులు నిర్వహణపై అవగాహన కల్పించారు.సీడ్ క్రాప్ జెనెటిక్స్ కంపెనీ పత్తి రకంతో రైతులు ఆదిక దిగుబడి సాధించవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీడ్ క్రాప్ జెనెటిక్స్ కంపెనీ డిస్ట్రిబ్యూటర్ జానకొండ శ్రీకాంత్,డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

-శెనార్తి మీడియా, ఆదిలాబాద్:

## మాదక ద్రవ్యాల నిర్మూలనకు కృషి చేయాలి

### యాంటీ డ్రగ్ ర్యాలీ కార్యక్రమం

మాదక ద్రవ్యాల నిర్ములనకు ప్రతీ ఒక్కరు కృషి చేయాలని ఆదిలాబాద్ పట్టణ డవ్ ఎన్జీవో చంద్రశేఖర్ అన్నారు.శనివారం ఆదిలాబాద్ పట్టణంలోని కేఆర్కే కాలనీ ఎంపీపీఎస్ స్కూల్ లో నషా ముక్త భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా యాంటీ డ్రగ్ ర్యాలీ కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా ప్రతీ విద్యార్థి తన విద్యార్థి దశలో చెడు వ్యాసనాలకు దూరంగా ఉంటూ ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని ఆ దిశగా కృషి చేయాలని వివరించారు. కాలుష్యంతో చెట్లు అంతరించిపోతున్నట్టుగా మాదకద్రవ్యాలకు బానిసైన మనుషులపై డ్రగ్స్ ప్రభావాన్ని చూపెట్టేలా పిల్లలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ ఎడ్యుకేటర్ సాయి కిరణ్,హెచ్ ఎం నర్ర నవీన్ యాదవ్,శ్రీరామ్ పాఠశాల సిబ్బంది,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

-శెనార్తి మీడియా, ఆదిలాబాద్:







## రైతులకు ఆల్బాగ్ కంపెనీ అవగాహన

- సరైన పురుగుమందులు,ఎరువులు వాడాలి
- కంపెనీ రీజినల్ మేనేజర్ టీ.సుధాకర్

రైతులు అధిక దిగుబడి కోసం సరైన పురుగుమందులు,ఎరువులు వాడుకోవాలని ఆల్బాగ్ కంపెనీ రీజినల్ మేనేజర్ టీ.సుధాకర్ సూచించారు.శనివారం ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలం దిగ్నూర్ గ్రామంలో రైతులకు పత్తి,మొక్కజొన్న పంటల సంరక్షణ,తెగుళ్ల నివారణపై అవగాహన సదస్సు నిర్వహించారు.పత్తి,మొక్కజొన్నలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని,ఎరువులు, పురుగుమందులు వాడే విషయంలో ఎటువంటి సందేహాలున్నా స్థానిక డిస్ట్రిబ్యూటర్ ద్వారా మాత్రమే,ప్రభుత్వం గుర్తించిన కంపెనీల మందులు వాడితే మంచి ఫలితాలు సాధించవచ్చన్నారు.ఈ కార్యక్రమంలో కంపెనీ టెరిటరీ మేనేజర్ కేమ సంతోష్,విఠల్ ఆగ్రో ఏజెన్సీస్ ప్రతినిధులు శంకర్,ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు..

-శెనార్తి మీడియా, ఆదిలాబాద్:





## ఆదిలాబాద్ సైన్స్ డిగ్రీ కళాశాలలో ఈకో బజార్

పర్యావరణంపై అవగాహన పెంచేందుకు ఆదిలాబాద్ డిగ్రీ కళాశాల సైన్సెస్ ప్రిన్సిపల్ సంగీత ఆధ్వర్యంలో శనివారం క్యాంపస్ ఈకో బజార్ నిర్వహించారు.విద్యార్థులు తయారుచేసిన వంటకాలు, పర్యావరణ పరిరక్షణకు ఉపయోగపడే వస్తువులను ప్రదర్శించి,విక్రయించారు.ఈ అమ్మకాల ద్వారా వచ్చిన డబ్బును కళాశాల అభివృద్ధికి ఉపయోగిస్తామని ప్రిన్సిపాల్ తెలిపారు.రాడపు సంతోష్ రీయుబుల్ ప్లాస్టిక్ విధానంలో మొక్కల నర్సరీ ప్రత్యేక ఆకర్షణగా నిలిచి అందర్నీ ఆకట్టుకున్నది.ఈ కార్యక్రమంలో ఎకో క్లబ్ కోఆర్డినేటర్ ఎండి అష్రాఫ్, సీనియర్ అద్యాపకులు అరుణ్, కుమార్, శ్రావణి, శ్రీధర్, మంజుల,జోష్న,చక్రవర్తి,రాడపు సంతోష్,రమకాంత్ గౌడ్,శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

-శెనార్తి మీడియా, ఆదిలాబాద్:

